



మంగళవారం 7 అక్టోబర్ 2025 పేజీలు : 10


## బిజెపిలోకి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం**

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కన్యాతాండ కి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పదిమంది బిజెపి యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సమక్షంలో సోమవారం చేరారు. కాంగ్రెస్ కార్యకర్తలకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బిజెపి పార్టీలో చేరిన యువకులకు పార్టీ పట్ల విధేయులుగా ఉండి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు మంగ్య నాయక్, ధర్మానాయక్ తదితరులు ఉన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలి

**కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన**

**పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 6.** మహబూబ్ నగర్ జిల్లా ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నాడు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీలను గెలుచుకొని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన తెలిపారు.ఎవరు ఎన్ని కల్లబొల్లి మాటలు మాటలు చెప్పినా నమ్మరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఉప్పరి గోపాల్. రిటైర్డ్ టీచర్ బి నర్సప్ప.బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి. బంటు సాయిలు. సత్యనారాయణ రెడ్డి. గబ్బర్ ఖాన్. బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## న్యాయవ్యవస్థపై దాడి చేసేవారిని దేశద్రోహులుగా ప్రకటించి కఠిన చర్యలు తీసుకోవాలి



**చిన్నంబావి. మండలం అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై జరిగిన దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కొల్లాపూర్ అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, న్యాయవ్యవస్థపై దాడి చేసిన వారిని దేశద్రోహులుగా ప్రకటించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడి వెనుక ఉన్న వ్యక్తులు, సంస్థలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సనాతన ధర్మానికి చెందిన కొందరు వ్యక్తులు న్యాయవ్యవస్థపై దాడి చేయడం సరికాదని వ్యాఖ్యానించిన ఆయన, “సనాతన ధర్మం ఉద్దేశం భారత గౌరవాన్ని తగ్గించడమేనా?” అని ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థ దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని, దానిపై దాడులు సహనీయమికావని బీఎస్పీ నేత బొల్లి కురుమయ్య అన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



జిల్లా అడిషనల్ ఎస్పి నోముల వెంకటేశ్వర్లు

మహిళల రక్షణే షీ టీమ్ ప్రధాన లక్ష్యమని జిల్లా అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు అన్నారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై కళాశాలల్లో, పాఠశాలల్లో, మరియు గ్రామాలలో మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి షీ టీమ్ సభ్యులు అవగాహన కల్పిస్తున్నారని, బాలికలు/మహిళలు మౌనంవీడితే విజయం సాధించినట్టేనని అన్నారు. ర్యాగింగ్,ఇవిటిజింగ్,ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీ-టీమ్ వాట్సాప్ నెంబర్ 8712657676 కాల్ చేయాల,జిల్లాలోని షీటీమ్స్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు మహిళలకు, బాలికలకు భద్రత పై భరోసా కల్పిస్తున్నారని, జిల్లాలోని హాట్స్పాట్ ప్రదేశాలలో షీ-టీమ్స్ నిరంతరం నిఘా ఉందని, మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షి-టీమ్ పోలీసులను సంప్రదించాలని అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐ టెన్షన్ టవర్లు వచ్చి రైతుల తిప్పలు నోట్ల మట్టి.

**పంటలకు హర్త్ కరెంటు.**

**పంటల దిగుబడి లేకపోవడం.**

**కుటుంబ జీవన ఆధారాలు లేక మళ్లీ వలస పాలమూరు బిడ్డలు.**





**కొల్లాపూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి.** మధ్యనాతిమ్మన్న దగ్గర ఉన్న భూములు మొత్తం 60 ఎకరాలు ఉన్నాయి. అట్టి భూమి యంగంపల్లి తాండ గ్రామ చివర నుండి బొందల గడ్డ స్మశానం వరకు మొత్తం భూమి 60 ఎకరాల మొత్తం పట్టా భూములు. ఆ భూములలో హై టెన్షన్ టవర్లు పడటం వలన రైతు పంటలకు నష్టం. కొందరి పొలాలలో టవర్లు పడడం ఒక రైతు పొలంలో రెండు కాళ్లు పడటం మరొక రైతు పొలంలో రెండు కాళ్లు పడడం.ఒక కాలుకు ఐదు లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తామని కాంట్రాక్టర్లు రైతులకు చెప్పి రైతులను నమ్మించి వాళ్ల పనులు మొదలుపెట్టారు. ఇప్పుడు కుటుంబ పోషణ జీవరాధారాల లేక పంటల దిగుబడి రాక వలసగా మళ్లీ పాలమూరు బిడ్డలు. ఒక కాలుకు వచ్చేసి 80.000 రూపాయలు మాత్రమే రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రైతులుకు టవర్ కాంట్రాక్టర్లు వివరించారు. కాంట్రాక్టర్ల మాటలు విని పెద్దలు సామెత చెప్పినట్లు నమ్మి నాన్న పోస్తే పిచ్చి పుల్లైనట్లు, అటు పంటలు రాక ఇటు ప్రభుత్వము ఆర్థిక సహాయం తగిన మోసపోయామని రైతులు. ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు. టవర్ల డబ్బులు కూడా మూడు విడతలుగా ప్రకటించారు. మొదటి విడతగా టవర్ల గుంతలు తీసినప్పుడు 30 వేల చిలుకు రూపాయలు చెల్లించారు. రెండో విడతగా టవర్ ఫిట్టింగ్ చేసిన తర్వాత 30 వేల రూపాయల లోపు చెల్లించారు. మూడో విడతగా టవర్ వైర్లు లాగినప్పుడు మిగతా డబ్బులు చెల్లించారు. టవర్లు రాకముందు పొలంలో ఏ పంట వేసిన వేరుశనగ. కంది. పెసర్లు. మినుములు. మొక్కజొన్న. జొన్నలు. కొర్రలు. ఆమిదలు. అనేక రకాల పంటలు వేసిన క్వింటాలకు రాబడి ఎక్కువగా ఉండేది. ఇప్పుడు టవర్లు రావడం వలన పొలాలను కొందరు రైతులు పొలాలను బడుగా ఉన్నాయి. కొంతమంది రైతులు పొలాలలో బోరులు ఉండడం వలన పంటలు వేసుకుంటున్నారు. వేసుకున్న పంటను కూడా టవర్ల అర్తు కరెంటు వలన వేసిన పంటలు వస్తావో రావు అని భయంతో ఉన్నారు. 60 ఎకరాల భూమి పట్ట భూమి రైతుల నోటిలో పుట్టిన ప్రభుత్వాలు.హై టెన్షన్ టవర్లు రాకముందు పంటలు శశశ్యామలంగా పండేటివి. వచ్చిన తర్వాత టవర్ల కింద పంటలు వేసిన పంట రాబడి లేదని రైతులు ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, టవర్ల కింద పంట వేస్తే పంటకు టవర్కు అర్తు కరెంటు పంటలపై ప్రభావం చూపుతుంది అందువలన పంట రాబడి తగ్గిపోతుందని రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

## చేతికి వచ్చిన పంట నేలపాలు.

రైతుల చేతుల మిగిలిన అప్పు.

తీర్చలేక రైతుల అవస్థలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి.** పెద్దఎగుదల దగ్గర పులిబొమ్మ సమీపంలో ఉన్న భూమి చెవ్వ శరమంద తండ్రి చెవ్వ చిన్న బాలయ్య. రామాపురం గ్రామ వాసులది. రైతుకు మూడు ఎకరాలు భూమి ఉన్నది. అందులో మొక్కజొన్న వేశారు. వేసిన మొక్కజొన్నల పంట 10 రోజుల కిందట అకాల తుఫాను వర్షాలు పడడం వలన ఒక ఎకరాన్నారా మొక్కజొన్న పంట నీలమట్టానికి ఒరిగినది. తదుపరి మళ్లీ రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి ఒక ఎక్కరాన్నారా కంకులతో ఉన్నది భూమి మీద ఒరిగినది. మొక్కజొన్న పంట రైతు అప్పు తెచ్చి మొక్కజొన్న పంట వేశారు అప్పు తీర్చలేక మళ్ళీ తిప్పలు మొదలయ్యాయి. అధికారులు పంటలను పర్యవేక్షించి తక్షణమే రైతులకు పంట నష్ట పరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బస్తా యూరియా దొరకక ఎన్నో ఇబ్బందులకు గురై. యూరియా తీసుకువచ్చి పంటకు వేశాను అలా కొన్ని రోజులు దగ్గరలో యూరియా లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న. మళ్లీ వానదేవుడు వచ్చి పంటలు నష్టం చేస్తే మా బాధ మా గోడు ఎవరితో మొరపెట్టుకోవాలి చెప్పుకోవాలి. స్పందించని అధికారులు ఆలోచన లేని ప్రభుత్వం. మళ్లీ నీతి మాటలు పలుకుతారు రైతే రాజు దేశానికి అన్నం పెట్టే రైతు అని అంటారు. కానీ అదే రైతుకు ఇన్ని ఇబ్బందులు ఎదురుకుంటుంటే ప్రభుత్వాలకు అధికారులకు కనపడతలేదా. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంటలను అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు.

# అమరగిరి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ.



**కొల్లాపూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి.** మండల అధికారి ఎంఈఓ పి ఇమ్మానుయేలు యం. పి. పి. స్ అమరగిరి పాఠశాలను ఆకస్మికంగా విజిట్ చేయనైనది. అక్కడి విద్యార్థుల పార్ఫామేన్స్ పుస్తక పఠనం లెక్కలు, ఇంగ్లీష్ పాఠ్యంశాలపై విద్యార్థులను అడగడం వారి పార్ఫామేన్స్ పూర్ గా ఉండడం చూసి మెరుగు పడేలా విద్యార్థులపై తాగుశ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.తక్కువ విద్యార్థుల పాఠశాలలకు హాజరవుతున్నారని. హాజరు రిజిస్టర్ పట్టికని చూశారు.పాఠశాల సమయానికి ముందే ఉపాధ్యాయులు వచ్చి విద్యార్థుల వారి ఇండ్లకు వెళ్లి విద్యార్థి వచ్చేటట్లు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలి విద్యార్థులు బడికి పంపండని చెప్పాలి. నోట్ బుక్స్ వ్రాయడం పై శ్రద్ధపెట్టి వ్రాయాలని విద్యార్థులకు నచ్చజెప్పి ప్రేమాభిమానాలతో భాగ్య స్వాములు కావాలని ఉపాధ్యాయులకు వివరించారు. మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు సూచించారు, వార్ష కాలంకాబట్టి విద్యార్థులకు పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రతంగా నుంచే విధంగా తగు జాగ్రత్తలు తీసుకొనివివరించారు. కార్యక్రమంలో. సిఆర్పి మహమ్మద్ అలీ. ఉపాధ్యాయులు చిన్నారులు తదితరులు. పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

**నాగర్ కర్నూల్ : (టౌన్) అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** నాగర్



కర్నూల్ పట్టణంలోని భరోసా సెంటర్‌ను అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్. వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. సెంటర్లో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించి బాధిత మహిళలకు అందించే సేవలపై సిబ్బందితో చర్చించారు. కేసుల పరిష్కారంలో వేగం,సమర్థత పెంచాలన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది మరింత సహానుభూతితో వ్యవహరించాలని అన్నారు. రికార్డుల నిర్వహణ,బాధితుల గోప్యతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్శనలో భరోసా సెంటర్ ఎస్సై,సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గ్రామంలో పగటిపూట వెలుగుతున్న విద్యుత్ దీపాలు

**నాగర్ కర్నూల్ : (టౌన్) అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో పగటి పూట కూడా విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి.దీంతో విద్యుత్ వృధాఅవడమే కాకుండా,విద్యుత్ బిల్లు పన్నుల రూపంలో ప్రజలపై పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని విద్యుత్ దీపాలు సాయంకాలం వేసి ఉదయం తీసేలా తగు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటడానికి.

**సిద్ధమవుతున్న కమల పువ్వు దళం.**

**పల్లెల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.**

**కొల్లాపూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి.** ఎన్నికల సన్నాహక సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు పిలుపునిచ్చారు, స్థానిక ఎన్నికల షెడ్యూలు రావడంతో కొల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో పల్లెల్లో భారతీయ జనతా పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధమవుతున్న కమలం పువ్వు దళాలు. పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటుచేశారు.సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ. పల్లెల్లో మండలాలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా ప్రజల సమక్షంలో ఉండి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, పల్లెల్లో మండలాలలో కమలం పువ్వు జెండా ఎగర వెయ్యాలని మాట్లాడారు.విజయదుందుభి మోగించడానికి సిద్ధమవ్వాలని ప్రతి గ్రామంలో గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామ మండల నాయకుడు,కార్యకర్త సిద్ధమవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు చేస్తున్న మోసపూరిత చర్యలను ఎండగడుతూ, ప్రజలను చైతన్యం చేస్తూ కమలం వికాసానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లో పలికి తీసుకపోవాలి. రేషన్ బియ్యం. వందరోజుల పని. గ్రామపంచాయతీ కార్మికుల పారిశుద్ధ్యం. ఆరోగ్యమే మహాభాగ్యము అనే విధముగా పల్లెల్లో చూస్తున్న ఆశా కార్యకర్తలు. అక్షరాభ్యాసం మొదలుకొని వనమాలు మొత్తం నేర్పే వరకు చేస్తున్న మన అక్కలు అంగన్వాడి వర్కర్లు. పోస్ట్ ఆఫీస్ తపాలా కార్యాలయాల ఉద్యోగాల వారికి ప్రజలకు యువతకు అందరికీ తెలియపరిచే విధంగా భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు వివరించాలని మాట్లాడారు. అనంతరం కొల్లాపూర్ కు జాతీయ హైవే లైన్ కేబుల్ బ్రిడ్జి అనేక పరిశ్రమల గురించి గ్రామాలలో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, క ార్యక్రమంలో. రాష్ట్ర, జిల్లా, మండల, అన్ని గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**-జిల్లా అడిషనల్ ఎస్పి నోముల వెంకటేశ్వర్లు**



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** మహిళల రక్షణే షీ టీమ్ ప్రధాన లక్ష్యమని జిల్లా అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు అన్నారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై కళాశాలల్లో, పాఠశాలల్లో, మరియు గ్రామాలలో మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి షీ టీమ్ సభ్యులు అవగాహన కల్పిస్తున్నారని, బాలికలు/మహిళలు మౌనంవీడితే విజయం సాధించినట్టేనని అన్నారు. ర్యాగింగ్,ఇవిటిజింగ్,ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీ-టీమ్ వాట్సాప్ నెంబర్ 8712657676 కాల్ చేయాల,జిల్లాలోని షీటీమ్స్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు మహిళలకు, బాలికలకు భద్రత పై భరోసా కల్పిస్తున్నారని, జిల్లాలోని హాట్స్పాట్ ప్రదేశాలలో షీ-టీమ్స్ నిరంతరం నిఘా ఉందని, మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షి-టీమ్ పోలీసులను సంప్రదించాలని అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామన్నారు. షీటీమ్స్ ద్వారా జిల్లాలో 18 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలను తీసుకోవాలని, ఎవరితోనైనా ఇబ్బందులకు గురైనట్లు భావిస్తే షి టీమ్ ను సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్ మాసంలో అందిన 08 పిర్యాదులలో 01, పెట్టీ కేసు 01, మరియు 06 మందికీ వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించి,70 ప్రాంతాల్లో హాట్స్పాట్ నిఘావుంచాగా 01 రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అతడిని కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు టి-సేఫ్ ఆప్ వినయోగించుకోవాలని ఇది ఇది ప్రయాణంలో భరోసా ఇస్తుందని తెలిపారు. అమ్మాయిలను ఎలాంటి ఇబ్బందికి గురి చేసి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ రాధాకృష్ణను పరామర్శించిన

**జర్నలిస్టులుజి**



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ సీనియర్ దళిత నాయకుడు రాధాకృష్ణను జర్నలిస్టులు పరామర్శించారు. ఇటీవల రాధాకృష్ణ గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్లా ఖాన్, జెమినీ సురేష్, సురేష్ రావు, రాజేష్ గౌడ్, ఖానాపురం, బాలస్వామి, మహమ్మద్ సాజీద్, శేఖర్, ప్రదీప్, వెంకటేష్, మహమ్మద్ సాదిక్, జంగిటి రాజేష్, రాష్ట్ర దళిత నాయకుడు జెట్టి ధర్మరాజు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మాజీ ఎమ్మెల్యే :కొప్పుల మహేష్ రెడ్డి**



**మహమ్మదాబాద్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మహమ్మదాబాద్/గండిడ్ మండలాల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం రామచంద్రారెడ్డి ఫామ్ హౌస్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అదేవిధంగా కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి,బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని, పార్టీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిర్ణయించనున్న జడ్పిటిసి,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, కెసిఆర్ కేటీఆర్ గారికి బహుమతిగా ఇవ్వాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి మహమ్మదాబాద్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, గండిడ్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్య నాయక్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, రాజేశ్వర్, బంటు నర్సప్ప, గీతా పాండు, గోపాల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, అశోక్ రెడ్డి, మరియు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.